# సేకరణ సంఘం 1950.. విచారణ సంఘం 1957

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఎకానమీ

## భారతదేశం-ధరల విధానం

- వ్యయసాయ ధరల విధానంలో ముఖ్య స్థానం ఆహార ధాన్యాలకు ఇవ్వాల్సి ఉంటుంది. భారత ప్రభుత్వం మొదటి నుంచి అదే పని చేసింది.
- 1931-51 మధ్య రెండో ప్రపంచ యుద్ధం, దేశ విభజన వల్ల, 1948లో సంక్షోభం వల్ల బియ్యం, గోధుమ ధరలు ఐదు రెట్లు పెరగడంతో ధరలపై నియంత్రణ విధించారు. ధరల స్థిరీకరణకు నియంత్రణ విధానమే సరైందని ప్రభుత్వం భావించింది. రేషనింగ్, కంట్రోళ్లు, పంపిణీ విధానాన్ని పాటించింది.
- ధరల నియంత్రణలో కనిష్ఠ, గరిష్ఠ ధరలను ప్రభుత్వం నిర్ణయించవచ్చు. కనిష్ఠ ధరలు, గరిష్ఠ ధరలు చిన్న రైతులకు నష్టం కలగకుండా కొంత వరకు రక్షణ కల్పిస్తాయి.
- వ్యవసాయ ధరల్లో అస్థిరతను, ఆర్థిక వ్యవస్థ మీద దాని ప్రభావాన్ని పరిశీలించిన ప్రభుత్వం 1950లో ఆహార ధాన్యాల సేకరణ సంఘాన్ని నియమించింది. ఆ సంఘం సిఫారసు మేరకు రేషనింగ్, కంట్రోళ్ల పంపిణీ విధానాన్ని కొనసాగించింది. అయితే 1953-54లో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినందున నియంత్రణ తొలగించింది.
- 1955 నుంచి మళ్లీ ధరలు పెరగడంతో 1957లో అశోక్ మెహతా అధ్యక్షతన ఆహార ధాన్యాల విచారణ సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ధరల నియంత్రణ కొనసాగించాలని, ప్రభుత్వం ఆహార ధాన్యాల వర్తకం చేపట్టాలని ఆ సంఘం సూచించింది. దాన్ని ఆమోదించి ప్రభుత్వం 1959లో ఒక వర్తక విధానాన్ని ప్రకటించింది. అయితే ఇది వరి, గోధుమ పంటలకే పరిమితమైంది. దాని అమల్లో కొన్ని చిక్కులు ఎదురయ్యాయి.
- 1959లో నియమించిన ఫోర్డు ఫౌండేషన్ బృందం నాట్లు వేయడానికి ముందే ప్రభుత్వం వ్యవసాయ వస్తువులకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని, వాటిని అమలు జరపడానికి శాశ్వత సంఘాన్ని నియమించాలని సిఫారసు చేసింది.
- 1964లో వరి, గోధుమలకు న్యాయపరమైన ధరలను సూచించడానికి L.K.ఝా అధ్యక్షతన ఆహార ధాన్యాల ధరల సంఘం ఏర్పడింది. ఈ సంఘం శాశ్వత ప్రాతిపదికన వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటును సూచించింది.
- పెద్ద నగరాల్లో రేషనింగ్ ప్రవేశపెట్టాలని, చౌక ధరల దుకాణాలు ఏర్పాటు చేయాలని, ధాన్యం నిల్వలను నియంత్రించాలని సూచించింది. వీటితో పాటు లైసెన్స్ పద్ధతి ద్వారా ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని క్రమబద్ధం చేయాలని సూచిస్తూ వ్యవసాయ ఉత్పత్తుల ధరలను నిర్ణయించడానికి వ్యవసాయ ధరల కమిషన్ కూడా నియమించాలని సిఫారసు చేసింది.
- 1966లో ప్రభుత్వం మరొక ఆహార ధాన్యాల విధాన కమిటీని నియమించింది. నాట్లు వేసే సమయానికి ముందే కనీస మద్దతు ధరలు ప్రకటించాలని, ప్రభుత్వ సేకరణ ధర కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ఉండాలని, దీర్ఘకాలంలో మద్దతు ధరలు స్థిరంగా ఉండాలని, ఆహార ధాన్యాల సేకరణకు తగిన యంత్రాంగం ఉండాలని సూచించింది.
- 'వర్షాల తరువాత ధరల మార్పులే వ్యవసాయదారునికి ప్రథమ శత్రువులు' అని సర్ రోజర్ థామస్ వ్యాఖ్యానించారు'.

**వ్యయసాయ ధరల కమిషన్**

- L.K ఝా కమిటీ సూచన ప్రకారం కేంద్ర ప్రభుత్వం 1965లో వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు చేసింది. 1965లోనే భారత ఆహార సంస్థ (FCI)ను కూడా నెలకొల్పింది. కేంద్ర గిడ్డంగుల సంస్థను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్ర గిడ్డంగుల సంస్థలను ఏర్పాటు చేశాయి.
- ఇది ప్రతి సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తులు మద్దతు, సేకరణ, జారీ ధరలను ప్రకటిస్తుంది. దీన్ని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (CCEA-Cabinet Committee on Economic Affairs) ఆమోదించాలి.

**వ్యవసాయ వ్యయాల కమిషన్ (ACPC)1985**

- 1985లో వ్యవసాయ ధరల కమిషన్ పేరును వ్యవసాయ వ్యయ ధరల కమిషన్‌గా పేరు మార్చారు.
- ACPC ని ఒక చట్టబద్ధమైన సంస్థగా మార్చాలని 2003లో Y.K. అలగ్ కమిటీ సూచించింది.
- ప్రస్తుత వ్యవసాయ వ్యయాల ధరల కమిషన్ చైర్మన్ : ప్రొ. విజయ్ పాల్ శర్మ

**వ్యవసాయ వ్యయాల ధరల కమిషన్ విధులు**

- వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా వరి, గోధుమ, బజ్రా, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, చెరకు, నూనె గింజలు, పత్తి, జనుము ధరల నిర్ణయంపై ప్రభుత్వానికి సూచనలివ్వడం మొత్తం ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యంగా ఉండాలి.
- ధరల విధానం సమర్థవంతంగా పనిచేయడానికి వీలుగా వివిధ వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు సూచించడం
- వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెటింగ్ పద్ధతిని, మార్కెటింగ్ వ్యయాన్ని పరిశీలించి వ్యవసాయ వ్యయాన్ని తగ్గించడానికి మార్కెటింగ్‌లోని వివిధ దశల్లో ధరల మార్జిన్‌లను సిఫారసు చేయడం
- ధరల మార్పులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైతే మొత్తం ధరల విధానం పరిధికి లోబడి తీసుకోదగిన చర్యలను సూచించడం
- ధరల విధానానికి సంబంధించిన అధ్యయనాలను, వ్యవసాయ ధరలకు సంబంధించిన సమాచార సేకరణ సౌకర్యాలను సమీక్షించడం, వాటిని మెరుగుపరచడానికి తగిన సూచనలివ్వడం
- వ్యవసాయ ఉత్పత్తులకు, ధరలకు సంబంధించిన ఏ సమస్యపైనైనా ప్రభుత్వం కోరినప్పుడు తగిన సలహాలు ఇవ్వడం
- CACP మద్దతు ధరను, సేకరణ ధరను, జారీ ధరను ప్రకటించడం

**దేశ వ్యవసాయ విధానంలోని ముఖ్యమైన అంశాలు**

**కనీస మద్దతు ధర**

- విత్తనాలు వేయకముందే పంటకు కనీస ధరను ప్రభుత్వం హామీ ఇస్తూ ప్రకటించే 'కనీస మద్దతు ధర' అంటారు.



- ఏ కారణం చేతనైనా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పతనమై రైతుకు గిట్టుబాటు కాకుండా నష్టపోయే పరిస్థితుల్లో ఆ వ్యవసాయ ధరల విధాన సాధనాల్లో అతి ముఖ్యమైనది.
- రెండో ప్రపంచ యుద్ధకాలం నుంచి భారతదేశం తరచూ ఆహార ధాన్యాల కొరత ఎదుర్కొంటున్న నేపథ్యంలో రేషనింగ్ విధానం ప్రవేశపెట్టింది. అందుకోసం ప్రభుత్వం ధాన్యం సేకరణ చేసింది. ఆహారధాన్యాల ఉత్పత్తి వృద్ధిని ప్రోత్సహిస్తూ, ధరల అస్థిరత వల్ల రైతులకు నష్టం కలగకుండా భరోసా ఇచ్చే క్రమంలో దేశంలో ఈ విధానం అమల్లోకి వచ్చింది.
- 1959లోనే ఫోర్డు ఫౌండేషన్ బృందం కనీస మద్దతు ధరల విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి సూచించినప్పటికీ, మొట్టమొదట 1966-67లో గోధుమ పంటకు కనీస మద్దతు ధర ప్రకటించింది. తర్వాత క్రమంగా ఇతర పంటలకు కూడా ఈ విధానం పొడిగిస్తూ వచ్చింది.

**లక్ష్యాలు**

- స్థిరమైన గిట్టుబాటు ధరల రూపంలో రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం
- ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధిని ప్రోత్సహించి ఆహార భద్రతకు భరోసా కల్పించడం
- దేశంలోని వ్యవసాయ శీతోష్ణ పరిస్థితులకు అనుగుణంగా వైవిధ్యంతో కూడిన పంటల తీరుతో జాతీయ జీవవైవిధ్యం దెబ్బతినకుండా అధిక ఉత్పాదకత సాధించే విధంగా సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం

**కనీస మద్దతు ధర వర్తించే ఉత్పత్తులు**

- ప్రతి సంవత్సరం వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్ సూచనలతో మొత్తం 22 పంటలకు కనీస మద్దతు ధర వేర్వేరుగా రెండు సమయాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది.
- MSP ప్రకటించే 22 రకాల పంటలు, ఖరీఫ్ పంటలు-14, రబీ పంటలు -6, ఇతర పంటలు -2, చెరుకు FRPని ప్రకటిస్తుంది.

1. **ఖరీఫ్ పంటలు :** వరి జొన్న, సజ్జలు, మొక్కజొన్న, రాగి, కందులు, పెసలు, మినుములు, వేరుశనగ, పొద్దుతిరుగుడు పువ్వు, సోయాబీన్, నువ్వులు, నైజర్ విత్తనం, పత్తి
2. **రబీ పంటలు:** గోధుమ, బార్లీ, ఉలవలు, అలసందలు, ఆవాలు, కుసుమ
3. **ఇతర పంటలు :** కొబ్బరి, జనుము

MSP కింద ఉన్న పంటల విభజన

1. ధాన్య ఆహార పంటలు- (7) వరి, గోధుమ, మొక్కజొన్న, సజ్జ, జొన్న, రాగులు, బార్లి
2. పప్పు ధాన్యాలు- (5) శనగలు, కందులు, పెసర్లు, మినుములు, అలసందలు
3. నూనె గింజలు (7) వేరుశనగ, ఆవాలు, సోయాబీన్, పొద్దు తిరుగుడు, నువ్వులు, కుసుమలు, వలిసెలు
4. ఇతర పంటలు (2) పత్తి, జనుము.

**రబీ సీజన్‌కు సంబంధించి 6 రకాలు పంటల మద్దతు ధరల పెంపునకు సంబంధించి కింద పేర్కొనడం జరిగింది.**

కనీస మద్దతు ధరలు ( క్వింటాలు రూ.లలో)

| పంట | కనీస మద్దతు ధర | | |
|---|---|---|---|
| | 2021-22 | 2022-23 | పెరుగుదల |
| గోధుమ | 2015 | 2125 | 110 |
| మసూర్ | 5500 | 6000 | 500 |
| బార్లీ | 1635 | 1735 | 100 |
| శనగలు | 5230 | 5335 | 105 |
| ఆవాలు | 5050 | 5450 | 400 |
| కుసుమ | 5441 | 5650 | 209 |

- నిత్యావసర సరకుల చట్టం 1995 కింద Statutory Provisions of the Sugar cane order 196లో భాగంగా 2009 వరకు చెరుకు పంటకు ఈ రకమైన మద్దతు ధర ప్రకటించింది. 2009లో సవరించి Statutory Minimum Price స్థానంలో Fair and Remunerative Priceని ప్రకటిస్తున్నారు. కేంద్రం ప్రకటించిన MSP కంటే రాష్ట్రం ఎక్కువ ధర ప్రకటిస్తే అది ' రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధర'.
- రాష్ట్రాల వారీగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ శాఖల్లో పనిచేసే ఆర్థిక, గణాంక సంచాలకులు అందించే సమాచారం పరిగణనలోకి తీసుకుంటుంది.

**వ్యయాల వర్గీకరణ**

1. **ఏ2 వ్యయాలు :** విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీలు, ఇంధనం, సాగునీరు మొదలైన ఉత్పాదకాల కోసం రైతులు నగదు రూపంలో గాని, వస్తు సేవల రూపంలో గాని వాస్తవంగా చెల్లించిన మొత్తం ఈ వ్యయం కిందికి వస్తుంది.
2. **ఎఫ్.ఎల్:** వ్యవసాయ పనుల్లో పాలు పంచుకున్నందుకు వేతనం చెల్లించని కుటుంబ సభ్యుల శ్రమకు ఆపాదించిన/చెల్లించినట్లు భావించిన వేతనం.
3. **సీ2 వ్యయాలు** ($C_2$ ): ఏ2, ఎఫ్.ఎల్. వ్యయాలకు అదనంగా రైతు తన సొంత భూమి మీద కోల్పోయిన అద్దె, స్థిర మూలధన ఆస్తుల మీద కోల్పోయిన వడ్డీ సీ2 వ్యయంగా పరిగణించబడుతుంది.

- కనీస మద్దతు ధరలను సిఫారసు చేయడంలో వ్యవసాయ వ్యయాలు ధరల కమిషన్ ఏ2+ ఎఫ్.ఎల్ సీ2 వ్యయాలను రెండింటిని పరిగణనలోకి తీసుకుటుంది. అయితే ప్రతిఫలాన్ని లెక్కించేటప్పుడు ఏ2+ఎఫ్.ఎల్ వ్యయాన్ని మాత్రమే లెక్కిస్తుంది.
- సీ2 వ్యయాలను కనీస మద్దతు ధరలు పోల్చటానికి ప్రమాణంగా మాత్రమే పరిగణిస్తుంది. కనీస మద్దతు ధరలు కొన్ని ప్రధాన రాష్ట్రాల్లోనైనా ఈ వ్యయాలను కలుపుకొంటాయో లేదో పరిశీలిస్తుంది.
- సీ2 వ్యయాలను కూడా పరిగణలోకి తీసుకొని కనీస మద్దతు ధరను మదింపు చేయాలని అభిజిత్ సేన్ సంఘం సూచించింది.
- ప్రపంచవ్యాప్తంగా వస్తువుల ధరలు, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు విపరీతంగా పెరిగిన వాస్తవాన్ని పరిగణలోకి తీసుకుంటూ స్వామినాథన్ సంఘం సీ2 వ్యయానికి అందులో 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధరలు లెక్కించాలని సూచించింది. అంటే సీ2 వ్యయానికి 1.5 రెట్లు అన్నమాట.
- అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయానికి 1.5 రెట్లు ఎక్కువగా ఉండే విధంగా కనీస మద్దతు ధరలు నిర్ణయిస్తామని 2018-19 బడ్జెట్‌లో ప్రకటించింది. ఆ విధంగానే 2020-21 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలు ప్రకటించింది. 2021-22 రబీ పంటలకు కనీస మద్దతు ధరలను నిర్ణయించడంలో కూడా స్వామినాథన్ సంఘం సిఫారసులను అనుసరించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది.

**జీనియస్ పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎడ్‌సిల్‌లో..

**న్యూఢిల్లీలోని ఎడ్‌సిల్ (ఇండియా) లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 257
- **పోస్టులు:** కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సెలర్, పీఎంయూ మెంబర్స్/కోఆర్డినేటర్
- అర్హతలు, ఎంపిక వెబ్‌సైట్ చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 3
- **వెబ్‌సైట్:** https://edcilindia.co.in

### యూజీసీ నెట్-2024

**యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ డిసెంబర్- 2024 నోటిఫికేషన్ విడుదలైంది.**

- **పరీక్ష పేరు:** యూజీసీ-నెట్-2024
- దీనిలో అర్హత సాధించిన వారికి జేఆర్ఎఫ్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు అర్హత లభిస్తుంది.
- **మొత్తం సబ్జెక్టుల సంఖ్య:** 85
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 10
- **వెబ్‌సైట్:** https://ugcnet.nta.ac.in

### సీపెట్‌లో...

**చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్, అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ కన్సల్టెంట్
- **విభాగాలు:** మ్యాథ్స్, ప్లాస్టిక్స్ టెక్నాలజీ, పాలిమర్ సైన్స్, కెమిస్ట్రీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 4
- **వెబ్‌సైట్:** https://www.cipet.gov.in

### పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ స్పెషల్: ఉద్యమ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సాహిత్య రంగంలో తెలంగాణ రాష్ట్ర అవార్డులు పొందిన తొలి కవులు?

గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ చరిత్ర



**1. కాకతీయులు గ్రామపాలనలో ప్రవేశపెట్టిన ఆయగార పద్ధతి గురించి సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ. ప్రభుత్వం వీరి సేవలకు అగ్రహారాలనే భూములను కేటాయించింది
బి. ఈ పద్ధతినే కుతుబ్ షాహీల కాలంలో బార బలూత, ఉత్తర భారతదేశంలో జాజ్‌మానీ పద్ధతి అంటారు
సి. వీరు గ్రామస్థులకు సేవలు అందిస్తారు. ప్రతిగా సంవత్సరానికి కొంత ధాన్యాన్ని పొందుతారు
డి. ప్రతి గ్రామానికి 12 మంది ఆయగార్లు అనే సేవకులను నియమించారు
1) బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

**2. కాకతీయుల కాలం నాటి సామాజిక వ్యవస్థ గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. ఓరుగల్లులో 27 కులాల ప్రజలు ఉన్నారని క్రీడాభిరామం తెలియజేస్తుంది
బి. శూద్రకులాలకు చెందిన కుల సంఘాలను సమయం అనేవారు
సి. బ్రాహ్మణుల కుల సంఘాలను మహాజన అని వ్యవహరించారు
డి. రెడ్డి కుల సంఘాలను నకరం అని పిలిచారు
1) ఎ, సి, డి 2) బి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే

**3. విష్ణుకుండినులు చేసిన శాసనాలు అవి అందించిన సమాచారానికి సంబంధించి తప్పుగా ఉన్న దాన్ని గుర్తించండి.**
1) చైతన్యపురి శాసనం - హీనయాన బౌద్ధ విహార నిర్మాణం
2) తుమ్మలగూడెం శాసనం - గోవిందరాజు విహారానికి గ్రామాల దానం
3) ఈపూరు శాసనం - బ్రాహ్మణులకు గో, హిరణ్య, భూదానాలు చేయడం
4) కాస్‌పూర్ శాసనం - దంతముఖ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**4. విష్ణుకుండినుల కాలంనాటి హిందూ ఆలయాల్లో లభ్యమైన దేవతా శిల్పాలు, అవి దొరికిన ప్రాంతాలను జతపరచండి.**
ఎ. కొండమోటు 1. మహిషాసుర మర్దిని శిల్పం
బి. కోడూరు 2. శివపార్వతుల శిల్పం
సి. ఎలాల్ గోవిందరావుపేట 3. పంచవీరుల ఫలకం
డి. వేంగి 4. భూవరాహ, నరసింహమూర్తి శిల్పాలు
1) ఎ-1, బి-4, సి-2, డి-3 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-3, బి-1, సి-4, డి-2

**5. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఇక్ష్వాకుల శాసనాలు ఎక్కువగా అమరావతిలో దొరికాయి
బి. ఇక్ష్వాకుల రాజచిహ్నం సింహం
సి. ఇక్ష్వాకులు తమ శాసనాల్లో ప్రాకృతానికి, సంస్కృతానికి బ్రాహ్మని లిపిని ఉపయోగించేవారు
డి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటి సంస్కృత శాసనాలు వేసింది ఇక్ష్వాకులే
1) బి, సి, డి 2) ఎ, బి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

**6. జతపరచండి.**

| శాసనం | రాజులు |
|---|---|
| ఎ. అల్లూరి శాసనం | 1. మీర పురుషదత్తుడు |
| బి. గురజాల శాసనం | 2. రుద్ర పురుషదత్తుడు |
| సి. గుమ్మడిదుర్రు శాసనం | 3. వాసిష్ఠీపుత్ర శ్రీ ఎహు బల శాంతమాలుడు |
| డి. కేసనపల్లి శాసనం | 4. వాసిష్ఠీపుత్ర శ్రీ శాంతమాలుడు |

1) ఎ-2, బి-4, సి-3, డి-1 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-3, బి-4, సి-1, డి-2

**7. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) నీతి సారం - రేచర్ల రుద్రుడు
2) నృత్య రత్నావళి - జాయాపసేనాని
3) నీతిశాస్త్ర ముక్తావళి - బద్దెన
4) ప్రతాపరుద్ర యశోభూషణం - విద్యానాథుడు

**8. కింది వాటిని జతపరచండి.**
ఎ. వస్త్ర రక్షక 1. వస్త్రాలకు రంగులు వేశారు
బి. వస్త్ర భేదకులు 2. నేత వారు
సి. దేవాంగులు 3. దర్జీలు
డి. తంతు వాయ 4. దారం తీసేవారు
1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-2, సి-4, డి-3

**9. కాకతీయుల కాలం నాటి వీరశైవ శాఖ గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. వీరశైవ శాఖ స్థాపకుడు కర్ణాటకకు చెందిన బసవన్న
బి. సంస్కృత భాషలో అనేక రచనలను రచించాడు
సి. ఇతను గొప్ప అభ్యుదయ, విప్లవ భావాలు కలిగిన సంస్కర్త
డి. ఇతను కాలాచూరి రాజు అయిన బిజ్జలకు ప్రధానిగా పనిచేశాడు
1) బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) పైవన్నీ

**10. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. జనాశ్రయ ఛందోవిచ్ఛిత్తి గ్రంథ రచయిత గణ స్వామి
బి. ప్రమాణ సముచ్ఛయం అనే గ్రంథాన్ని రచించింది దిగ్నాగుడు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైవేవీ కావు

**11. దేశంలోనే అరుదైన గోదాదేవి ఆలయం కింది ప్రదేశాల్లో ఎక్కడ ఉంది?**
1) విభజన పూర్వపు మెదక్ - గజ్వేల్‌లో
2) విభజన పూర్వపు రంగారెడ్డి - ఏదులాబాద్‌లో
3) విభజన పూర్వపు ఖమ్మం - సత్తుపల్లిలో
4) విభజన పూర్వపు నల్లగొండ - పానగల్లులో

**12. ఈఖిలి అనే పట్టణం ప్రస్తుత పేరు?**
1) సుల్తానాబాద్
2) జహీరాబాద్
3) హుజూరాబాద్
4) మహబూబాబాద్

**13. కింది వారిలో 'క్విట్ ఇండియా' నినాదం ఇచ్చినవారు?**
ఎ. రావాడ సత్యనారాయణ
బి. సదాలక్ష్మి
సి. శ్రీధర్ రెడ్డి డి. మల్లికార్జున్
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) పైవారందరూ

**14. సాహిత్య రంగంలో తెలంగాణ రాష్ట్ర అవార్డులు పొందిన తొలి కవులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. దాశరథి రంగాచార్య పురస్కారం 1. తిరుమల శ్రీనివాసాచార్యులు
బి. దాశరథి కృష్ణమాచార్య పురస్కారం 2. గోరటి వెంకన్న
సి. అరుణ్ సాగర్ సాహితీ పురస్కారం 3. అమ్మంగి వేణుగోపాల్
డి. కాళోజీ పురస్కారం 4. అంపశయ్య నవీన్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**15. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) మన్నెంకొండ జాతర - మహబూబ్ నగర్
2) పెద్దగొల్ల గట్టు జాతర - ఆదిలాబాద్
3) కొమురవెల్లి జాతర - వరంగల్
4) బెజ్జంకి జాతర - కరీంనగర్

**16. 1952 ముల్కీ ఉద్యమం గురించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. విద్యార్థి జేఏసీకి కన్వీనర్‌గా బుచ్చయ్య ఎన్నికయ్యారు
బి. 1952, జూలై 26న హయగ్రీవాచారి నాయకత్వంలో వేలాది విద్యార్థులు ర్యాలీ చేపట్టారు
సి. 1952, సెప్టెంబర్ 3న సిటీ కాలేజ్ దగ్గర జరిగిన కాల్పుల్లో నలుగులు విద్యార్థులు మరణించారు
డి. మొదటగా ఈ ఉద్యమం ఖమ్మంలో ప్రారంభమైంది
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**17. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. గోవిందరావుపేట గ్రామంలో కళ్యాణి చాళుక్యుల కాలం నాటి శిల్పం లభ్యమైంది
బి. ఆవంచలో కళ్యాణి చాళుక్యుల కాలం నాటి ఏకశిలా వినాయకుడి విగ్రహం లభ్యమైంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) పైవేవీ కావు

**18. నిజాం పాలనకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. అక్బర్ నావిస్ 1. పోస్ట్‌మ్యాన్
బి. హర్కారా 2. పన్నులు వసూలు చేసేవాడు
సి. కుఫియ నావిస్ 3. వార్త లేఖకులు
డి. మాఫ దార్ 4. గూఢచారులు
1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**19. సికింద్రాబాద్‌లోని మౌలాలి దర్గా కింది వారిలో ఎవరి పుణ్యక్షేత్రం?**
1) హద్రమత్ అరబ్బులు
2) సిద్ది ముసల్మాన్‌లు
3) సున్నీ ముసల్మాన్‌లు
4) షియా ముసల్మాన్‌లు

**20. కింది వాటిలో ఆరు సంవత్సరాల పథకాల్లో లేనిది?**
1) ఒక ప్రత్యేక రాష్ట్ర ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయడం
2) ఉద్యోగ నియామకాలకు ప్రమోషన్లకు స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వడం
3) కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం
4) రెండు హైకోర్టులు ఒకటి ఆంధ్రకు, మరోటి తెలంగాణకు ఏర్పాటు చేయడం

**21. హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్లు వారి పాలనా కాలాన్ని అనుసరించి సరైన కాల క్రమాన్ని గుర్తించండి.**
1) సెడెన్ హోమ్, కిర్క్ ప్యాట్రిక్, హెన్రీ రస్సెల్స్, చార్లెస్ మెట్ కాఫ్
2) సెడెన్ హోమ్, చార్లెస్ మెట్ కాఫ్, హెన్రీ రస్సెల్స్, కిర్క్ ప్యాట్రిక్
3) కిర్క్ ప్యాట్రిక్, హెన్రీ రస్సెల్స్, సెడెన్ హోమ్, చార్లెస్ మెట్ కాఫ్
4) కిర్క్ ప్యాట్రిక్, సెడెన్ హోమ్, హెన్రీ రస్సెల్స్, చార్లెస్ మెట్ కాఫ్

**22. నిజాం నసీరుద్దౌలా బ్రిటిష్ వారి నుంచి తీసుకున్న రుణాలను చెల్లించలేనందుకు ఏ ప్రాంతాలను బ్రిటిష్ వారికి దారాదత్తం చేశాడు?**
ఎ. ఔరంగాబాద్ బి. బీరార్
సి. ఉస్మానాబాద్ డి. రాయ్‌చూర్
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**23. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌పై 1947, డిసెంబర్ 4న కింగ్‌కోటిలో జరిగిన హత్యాయత్నంతో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించండి.**
ఎ. నారాయణ పవర్
బి. రావి నారాయణ రెడ్డి
సి. జగదీశ్వర ఆర్య డి. గంగారం
ఇ. కొండా లక్ష్మణ్ బాపూజీ
1) ఎ, బి, సి, ఇ 2) ఎ, సి, డి, ఇ
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి, ఇ

**24. నాజర్ జంగ్, ముజాఫర్ జంగ్‌లను హత్య చేసిన పఠాన్ నవాబ్‌లను గుర్తించండి.**
1. సావనూర్ నవాబు అబ్దుల్ కరీం ఖాన్
2. కర్నూలు నవాబు హిమ్మత్ బహదూర్ ఖాన్
3. కడప నవాబు అబ్దుల్ నబీ ఖాన్
4. పైవారందరూ

**25. కింది వాటిని వ్యవస్థాప ఆధారంగా క్రమ పద్ధతిలో అమర్చండి.**
ఎ. ఉస్మానియా జనరల్ హాస్పిటల్
బి. సిటీ కాలాజీ
సి. ఉస్మానియా యూనివర్సిటీ
డి. నిజాం కాలేజీ
1) బి, డి, సి, ఎ 2) డి, సి, బి, ఎ
3) బి, సి, డి, ఎ 4) డి, బి, సి,

**26. కింద పేర్కొన్న మహిళలు వారికి సంబంధించి సంస్థలను జతపరచండి.**
ఎ. థెహ్మి నబాయి ధాగే 1. మహిళా సమాజం
బి. మార్గరెట్ ఇక్ జిమ్స్ 2. యువతి శరణాలయం
సి. రావి చెట్టు లక్ష్మీనరసమ్మ 3. చిల్డ్రన్ సొసైటీ
డి. యామిని పూర్ణతిలగం 4. అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ అడ్వాన్స్‌మెంట్
1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**27. కింది వాటిలో వక్ఫ్ భూములు అంటే?**
1) గ్రామ అధికారులకు ఇచ్చిన భూములు
2) ముస్లిం మత సంస్థల నిర్వహణకు ఇచ్చిన భూములు
3) ముస్లిం పురోహితులకు ఇచ్చిన భూములు
4) ముస్లిం అధికారులకు ఇచ్చిన భూములు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.4 | 4.4 | 5.1 |
| 6.2 | 7.2 | 8.1 | 9.2 | 10.3 |
| 11.2 | 12.2 | 13.3 | 14.4 | 15.2 |
| 16.1 | 17.3 | 18.1 | 19.4 | 20.4 |
| 21.4 | 22.2 | 23.2 | 24.4 | 25.2 |
| 26.1 | 27.2 | | | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్, నిజామాబాద్

